ప్రతాప వెంకట సుబ్బారాయుడు తెలుగు కథ

# విషాదయోగం

సెల్ రింగవడంతో ఆన్సర్ బటన్ నొక్కి చెవి దగ్గర పెట్టుకున్నాను.

"రాయుడుగారూ.. నేను నారాయణశర్మని.. గుర్తుకొచ్చానా? కాలనీలో మనం కలసి వుండేవాళ్ళం"

"ఆ.. ఆ.. అబ్బ.. చాలా కాలమైందండి.. మిమ్మల్ని చూసి.."

"అవునండీ.. ఈ వారం విడుదలైన వారపత్రికలో మీ కథ చూశాను.. చదివాను.. వస్తు వైవిధ్యంతో చక్కగా రాశారు. నాకు బాగా నచ్చింది. పత్రిక వాళ్ళు కథ చివరన మీ సెల్ నెంబరు ఇవ్వడంతో ప్రాణం లేచొచ్చింది. ఇహ వుండబట్టలేక ఫోన్ చేశాను"

"నా అదృష్టమండి.. మీతో కలసి మాట్లాడాలని ఎప్పటినుండో అనుకుంటున్నాను. అప్పట్లో మీ చుట్టాలు మల్కాజ్‌గిరిలో వున్నారని చెప్పినట్టు గుర్తు. మేము ఈసిఐఎల్ దగ్గరగా వుంటున్నాం. అక్కడికి వచ్చినప్పుడు మీకు వీలైతే ఒకసారి మా ఇంటికి రారాదూ.."

"తప్పకుండా.. వచ్చే ఆదివారమే వస్తాను"

"చాలా సంతోషమండి" అని ఆయన సెల్ నంబరు తీసుకుని.. మా ఇంటికి చేరుకోవడానికి ల్యాండ్ మార్క్స్ చెప్పాను. ఫోన్ పెట్టేశాక నా మనసు.. గతంలోకి మేము అప్పట్లో వున్న కాలనీలోకి పరుగు పెట్టింది.

★ ★ ★

నారాయణశర్మగారి ఫోన్ నాకు చాలా ఆనందం కలిగించిన మాట వాస్తవం. నిజానికి నాకూ ఆయనకి వయసు తేడా చాలా ఎక్కువ. ఆయన మా నాన్నగారి కొలీగ్. ఒక సంస్థ కాలనీ క్వార్టర్స్‌లో వుండే వాళ్ళం. మేము కింది వాటాలో వుంటే ఆయన పై వాటాలో వుండేవారు. నారాయణశర్మ అందగాడు. పాత సినిమాల్లో ఏ.ఎన్.ఆర్.లా వుండేవారు. ఆయన భార్య పేరు విశాల. రత్న మాణిక్యాల్లాంటి కూతురు, కొడుకు. అందమైన కుటుంబం.

నాకూ ఆయనకి మొదట్లో నవ్వు ముఖాల పరిచయమే వుండేది. అయితే ఒక వారపత్రిక నిర్వహించిన కథల పోటీలో నా కథకి ప్రైజ్ వచ్చింది. అది చూసి ఆయన "మీరు కథలు రాస్తారా? నాకు కథలు రాయడమంటే ఇష్టం. ఒకప్పుడు రెండు మూడు కథలు నేనూ రాశాను. తర్వాత బాధ్యతల బరువుతో మానేశాను. కానీ కథలన్నా, కథలు రాసే వారన్నా.. ఆ అభిమానం పోలేదు" అని స్వీట్ డబ్బా ఒకటి నా చేతిలో పెట్టారు.

"థాంక్స్! ఇప్పుడివన్నీ ఎందుకండీ" అన్నాను మొహమాటపడుతూ..

"అబ్బెబ్బే.. ఏదో నా తృప్తి కోసం. నా స్నేహితుడి కొడుకు పత్రికలో ప్రచురించే కథలు రాస్తున్నాడంటే నాకెంత ఆనందం.. గర్వం? " అన్నాడు.

అదే మొదలు ఆయనతో నా మాటల పరిచయం.

ఆ తర్వాత రాసిన, రాయబోయే కథల



## ఆక్స్‌ఫర్డ్ అంటే..

వెంగళప్పని 'ఫోర్డ్ అంటే ఏంటి నాన్నా?' అని అడిగాడు చిన వెంగళప్ప. 'కారు' అన్నాడు వెంగళప్ప. 'మరి ఆక్స్‌ఫోర్డ్ అంటే?' మళ్లీ అడిగాడు చిన వెంగళప్ప. వెంటనే 'అది కూడా తెలీదా? ఎద్దులబండి' చెప్పాడు వెంగళప్ప.

మీద మా ఇద్దరి మధ్యా తరచూ చర్చ జరుగుతుండేది. ఆయన మృదుస్వభావి. కథల్ని నిష్పక్షపాతంగా విమర్శిస్తూ.. కథలో ఏవన్నా లోటుపాట్లుంటే సున్నితంగా తెలియచెప్పేవారు. ఆయనతో కొంతకాలం గడిపాక నాకు అర్థమైందేమిటంటే ఆయనో సాహితీ పిపాసి. సాహిత్యం విషయంలో చంటి పిల్లాడయిపోతాడు. రచయితల్ని.. వారి రచనల్ని అవపోశన పట్టేశాడు.

“సాహిత్యం మీద మీకింత అవగాహనా, పట్టు వుంది కదా! మీరూ కలం కదపొచ్చుగా?” ఒకరోజు ఆయనతో అన్నాను.

“మీకంటే ఇంకా పెళ్ళి కాలేదు. నాకా ఎన్నెన్నో బాధ్యతలు. రాయడానికి చాలా ఏకాగ్రత కావాలి. కానీ చదవడానికి అక్కర్లేదు. అందుకే నేను కలానికి క్యాప్ పెట్టి, కళ్ళకి రచనలు చదవడమనే పనిపెట్టాను” అని నవ్వేశాడు.

ఆ తర్వాత నా పెళ్ళి జరగడం.. మా నాన్నగారు పరమపదించడం.. ఇహ మేమక్కడ వుండలేక క్వార్టర్స్ ఖాళీచేసి ఈసిఐఎల్ దగ్గరున్న సొంతింటికి మారిపోవడం జరిగింది. అప్పట్లో సెల్‌ఫోన్లు లేవు. మా నాన్నగారు లేని ఆ కాలనీకి వెళ్ళ బుద్ధికాలేదు. నారాయణశర్మగారు కూడా జీడిమెట్లలో వున్న సొంతింటికి మారిపోయారని.. తర్వాత ఒకాయన ద్వారా తెలిసింది. అందువల్ల నాకూ నారాయణశర్మగారికీ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ ఏర్పడింది.

★ ★ ★

మళ్ళీ పదిహేడేళ్ళ తర్వాత.. సెల్‌ఫోన్లో ఇలా.. నా మనసు సంతోష సాగరమైంది.

ఆదివారం కోసం చకోర పక్షిలా ఎదురు చూశాను.

అనుకున్న రోజు రానే వచ్చింది.

పొద్దున్నే ఫోన్ చేసి ఆయన వస్తున్నాడన్న విషయం మరోసారి కన్ఫర్మ్ చేసుకున్నాను.

ఆయన పదింటికి వచ్చాడు.

మనిషిలో మునుపటి అందం లేదు. ఒంటిమీద శ్రద్ధ కూడా తీసుకుంటున్నట్టు లేదు. బక్కగా అయిపోయాడు. ఆయన్ని చూస్తే కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

పలకరింపుల పర్వంలో నా భార్యాపిల్లలని ఆయనకి పరిచయం చేశాక.. ఉప్మా పెసరట్టు తిని, అందరం కాస్త కాఫీ తాగడం పూర్తయ్యాక..

“విశాలగారిని కూడా తీసుకు రావలసింది” అన్నాను.


ఆయన కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి. “ఆమె ఎప్పుడో చనిపోయింది” అన్నాడు.

నాకు మిన్ను విరిగి మీద పడినట్టనిపించింది.

“ఎప్పుడూ, ఎలా?” అడిగాను షాక్‌తో.

“మా ఇద్దరి ఊళ్ళు పక్కపక్కవి కావడంతో మా ఇళ్ళలో ఒకేసారి తలపెట్టిన శుభకార్యాల్లో పాలుపంచుకోవడానికి మేము ఊరు బయల్దేరాం. ముహూర్తాలు ఒకేసారి కావడంతో ఎవర్నీ నొప్పించకుండా తనవాళ్ళ కార్యక్రమానికి తను.. మా వాళ్ళ కార్యక్రమానికి నేను వెళ్ళాలని ముందే నిర్ణయించుకున్నాం. అలాగే వెళ్ళాం కూడా.. కానీ.. కానీ..” బాధవల్ల ఆయన గొంతు జీరపోవడంతో చెప్పలేక పోయాడు.

“సారీ.. మీకు అనవసరంగా గుర్తు



కార్డు కథలు

# అర్హత

సీతారామ్‌కి కేంద్రప్రభుత్వం పద్మశ్రీ బిరుదునిచ్చి గౌరవించింది. అంతకు ముందు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అతని కథల సంపుటికి వచ్చింది. బందరులో ఉంటున్న అతని చిన్ననాటి స్నేహితులు అతనికి



సన్మానం చేయాలని హైదరాబాద్‌లో ఉంటున్న సీతారామ్‌ని సొంతూరు బందరుకి పిలిచారు. ముఖ్యమంత్రి చేతుల మీదు గా సన్మానం చేయించారు.

మర్నాడు సీతారామ్ చిన్ననాటి స్నేహితులు అతని ఇంటికి వచ్చి కాలేజీ రోజులు నెమరు వేసుకుంటున్నారు. ఆ మిత్రుల్లో ఒకడైన గుర్నాథం వ్యాపారాలు చేసి కోటీశ్వరుడయ్యాడు. డబ్బు సంపాదించని వాళ్లంటే అతనికి చిన్నచూపు. సీతారామ్ డబ్బు ఏమీ సంపాదించలేదనీ.. ఏదో ఉద్యోగం చేసుకుంటూ బతుకుతున్నాడనీ ఎందుకూ పనికిరాని కథలు రాసుకుంటున్నాడనీ చిన్నచూపు. అందరి ముందూ ఎద్దేవా చేస్తూ "సీతారామ్! ఏం సంపాదించావోయ్ కథలు రాసి?" అని ప్రశ్నించాడు.

సీతారామ్ నవ్వి అతని ముందు కొన్ని ఫొటోలుంచి చూడమన్నాడు. "ముఖ్యమంత్రి పక్కన కూర్చునే అర్హత సంపాదించాను. రాష్ట్రపతినీ, ప్రధానమంత్రినీ కలుసుకుని వారి చేతుల మీదుగా సన్మానం అందుకున్నాను. కథకుడిగా నా కీర్తి ఎప్పటికీ పుస్తకాల్లో నిక్షిప్తమై ఉంటుంది" అని జవాబు చెప్పాడు.

ధనం సంపాదించడమే గొప్ప కాదని సీతారామ్ మాటల్లో అర్థం తెలుసుకుని సిగ్గుపడ్డాడు గుర్నాథం.

**– వాణిశ్రీ**, కూకట్‌పల్లి

చేశాను. ఇక మర్చిపోండి. మనం సరదాగా సాహిత్యం గురించి మాట్లాడుకుందాం" అన్నాను.

"లేదు.. లేదు.. ఫర్వాలేదు.." అని తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

"అలా ఎవరి కార్యక్రమాలకి వాళ్ళ మెళ్ళాం. అంతలో మా వాళ్ళు 'మీ ఆవిడింట్లో శుభకార్యం పూర్తయింది కాబట్టి సరదాగా రేపు ఇక్కడికి రమ్మను. గంట ప్రయాణమేగా! రెండురోజులుండి వెళదురుగానీ..' అన్నారు. నేను 'సరే'నని మా ఆవిడకి ఫోన్ చేశాను.

'శుభకార్యంలో పూర్తి బాధ్యత నేనే తీసుకున్నాను. పనులన్నీ చేసి బాగా అలసిపోయాను. నేను రావడం కుదరదండి. మీరే రేపో ఎల్లుండో ఇక్కడికొచ్చేయండి. మనం హైద్రాబాదు వెళ్ళిపోదాం' అంది.

'అలా అంటే ఎలా చెప్పు? వాళ్ళు బాధపడతారు' అన్నాను.

'మనమేమన్నా కొత్త దంపతులమా? నేను అక్కడకి రాకపోతే పట్టించుకోడానికి. మీరే ఎలాగోలా సర్దిచెప్పండి ప్లీజ్' అంది.

'నా మాట కాదనకు. అందరూ నిన్ను చూడాలంటున్నారు. చాలా కాలానికి అరుదుగా కలిశాం. పిల్లల్ని తీసుకుని రేపు బయల్దేరి ఇక్కడకు వచ్చేయి. ఇక్కడే విశ్రాంతి తీసుకుందువుగానీ' అన్నాను.

తను సరేనంది. ఆ మరుసటిరోజు బస్‌లో బయల్దేరి వస్తుంటే.." ఆయన కళ్ళలో నీళ్ళు ధారలు కట్టాయి.

"..వస్తుంటే ఒక చెట్టుకొమ్మ విరిగి బస్ ముందరి అద్దాల గుండా దూసుకొచ్చి ముందు సీట్లో కూర్చున్న మా ఆవిడ గుండెల్లోంచి చొచ్చుకుపోయింది. రాళ్ళ దుద్దు

లతో.. మెరిసే ముక్కెరతో.. పార్వతీదేవిని తలపిస్తూన్న అందమైన ముఖం.. గుండెల్లోకి గునపంలా దారుణంగా దిగబడిపోయిన చెట్టుకొమ్మా.. నన్ను నేను నిభాయించుకోలేకపోయాను. నిన్నటిదాకా నాతో వుండి, అర్ధభాగం అలంకరించిన నా భార్య రక్తమోడుతూ.. విగతజీవిలా.." చిన్న పిల్లాడిలా ఏడ్చేశాడు.

నిజమే గుండెల్ని పిండేసే విషాదం. అకాల మృత్యువు అస్తిత్వ చిరునామా.. పాపం! ఆ విషాదయోగాన్ని ఆయనెలా తట్టుకున్నాడో.

"నా హృదయాన్ని ఛిద్రం చేసి.. నన్ను ఒంటరిని చేసింది ఆమె మరణం.. ఆమె మరణం నన్ను మానసికంగా, శారీరకంగా బాగా కృంగదీసింది. కానీ అంతకన్నా మరో బాధ నన్ను అనుక్షణం వేధిస్తోంది. మానసికంగా చిత్రవధ చేస్తోంది" అన్నాడు.

"మరో బాధా? ఏమిటది?" ఆశ్చర్యంగా అడిగాను.

"మా ఆవిడ బతికున్నప్పుడే మా అమ్మాయి పెళ్ళి చేసేశాం. తన తమ్ముడికే ఇచ్చి చేశాం. వాళ్ళు హాయిగా ఊర్లో వుంటున్నారు. మా బాబిగాడు తెలుసుగా.. చైతన్య.. వాడు తన తల్లి చావుకి పరోక్షంగా నేనే కారణమని నాతో ఆ రోజు నుండి మాట్లాడడం మానేశాడు. తల్లిని అనవసరంగా రమ్మని.. తొందరబెట్టి చంపేశానని.. తమకి తల్లి ప్రేమని దూరం చేశానని నాపై అకారణ ద్వేషం. నన్ను శత్రువుని చూసినట్టు చూస్తాడు. వాడిప్పుడు హైటెక్ సిటీలో పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. వుండడానికి వాడూ, నేనూ ఒకే ఇంట్లో వుంటాం. కానీ ఎవరి గదిలో వాళ్ళం వంట చేసుకుంటాం. నేను రిటైరయ్యి పదేళ్ళయింది. నా పెన్షన్‌తో నేను బతుకు వెళ్ళదీస్తున్నాను. నేనా ఇంట్లో వున్నట్టే ప్రవర్తించడు. వాడికి పెళ్ళి చేసి, మనవలు మనవరాళ్ళతో హాయిగా కాలక్షేపం చేయవలసిన ఈ వయసులో.. ఈ వృద్ధాప్యంలో... భగవంతుడు నాకు గొప్ప శిక్షే వేశాడు" కళ్లలోంచి ఉబికి వస్తున్న కన్నీళ్ల ధార.

"ఇదేమి శిక్ష? విధిచేసిన నిర్వాకానికి ఆయన్నెందుకు బలిచేయడం? కట్టుకున్న భార్యపోయి భరించలేని దుఃఖంతో, మానసిక క్షోభతో తల్లడిల్లిపోతున్న ఆయన్ని వృద్ధాప్యంలో కొడుకుగా ఊరడించవలసింది పోయి... శిక్ష విధించడమా?" అని మనసులో అనుకున్నాను.

ఆయన్నెలా ఊరడించాలో అర్థం కాలేదు. చాలాసేపు కళ్లనీళ్లతో తన మనసులో ఎన్నాళ్ళుగా గూడుకట్టుకుందో.. బాధని నాతో పంచుకుని కాస్త ఉపశమించాడు. కానీ ఇంటికెళితే మళ్ళీ మొదలే కదా!

సంధ్యచీకట్లు ముసురుకుంటున్నాయి. భారంగా అయినా బాగా గడిచిపోయింది కాలం.

"ఇక నేను వెళతాను. చీకటయితే బండి నడపడం కష్టం కదా!" ఒక విషాదపు నవ్వు నవ్వి బయల్దేరాడు.

"పోనీ ఇవాళికి మా ఇంట్లో ఉండిపోవచ్చుకదా! రేపు ఉదయాన్నే వెళ్ళొచ్చు" అన్నాను నొచ్చుకుంటూ.

"లేదు వెళ్ళాలి... ఎంత రాత్రయినా ఇంటికొచ్చేవాడిని చూస్తే నాకదో తృప్తి" అన్నాడు.

అలాంటి పిల్లలకి ఇలాంటి తండ్రులే వుంటారు. నా కళ్లలో నీళ్లు నిలిచాయి.

* * *

**ఉపసంహారం..**

ఈ మధ్యే నారాయణశర్మగారు గుండెపోటుతో స్వర్గస్తులైనట్లు తెలిసింది. ఈ లోకంలో ఎలాగూ ఆయనకి శాంతిలేదు కనీసం పైలోకంలోనన్నా ఆయన ఆత్మకు శాంతి లభించాలని కోరుకుంటున్నాను. V